


## ఈ టుటోరియల్ లో మీరు ఉషా జానోమ్ గేదరింగ్ ఫ్రూట్ ని ఉపయోగించి ఫ్యాషనబుల్ స్టోల్ ని కుట్టటం ఎలాగో తెలుసుకుందాం.



మీరు మీ పాత దుపట్టాని లేదా స్టోల్ ని అందమైన స్టైల్ స్టేట్మెంట్ గా మార్చేసుకోవచ్చు, అదీ దీనికి గేదర్స్ ని మాత్రమే జోడించటం ద్వారా. గేదరింగ్ ఫ్రూట్ ని ఉపయోగించటం ఎలాగో మీరు బాగా తెలుసుకోవటానికి, మీరు ఇంతకుముందు చూడకపోతే ఇప్పుడు మా గేదరింగ్ ఫ్రూట్ టుటోరియల్ వీడియోని చూడండి. ఏదైతేనేం, మీకు ప్రాథమిక కుట్టు వేయటం తెలిస్తే, మీరు కూడా దీనికి మారిపోవచ్చు.

ఇందుకు మీకు ఉషా జానోమ్ గేదరింగ్ ఫ్రూట్, 140 x 15 ఇంచెస్ కొలతగల గుడ్డముక్కలేదా మీ దగ్గరున్న స్టోల్, కొంచెం దారం, ఒక స్కేల్, ఒక మార్కర్ అవసరం. మీరు మీ పాత దుపట్టానికి కూడా ఉపయోగించుకోవచ్చు, దానిని మీకు కావాల్సినంత పొడవుకి కట్ చేసుకోవాలి, మీరు ఇది చేస్తుంటే మరి దాని కట్ చేసిన అంచులని కుట్టుకోవాలి. కాకపోతే ఆ ఫ్యాబ్రిక్ మరీ మందంగా లేదా బరువుగా ఉండకుండా చూసుకోవాలి.

జిగ్ జాగ్ మడతపద్ధతిలో ఫ్యాబిక్ ని ఎలా మడిచామో చూడండి. మడిచిన ఫ్యాబిక్ ముక్కని పతి మూడు అంగుళాలకి పాయింట్స్ ని ఎలా మార్క్ చేస్తున్నానో మీరిప్పుడు చూడండి, అంచు నుంచి మొదలుపెట్టాలి.

మడతలని మార్క్ వరకు తీసుకువెళ్లాలి, అలాగే వాటి మధ్య మూడు అంగుళాల ఖాళీల పాయింట్స్ ని వదిలిపెట్టాలి. ఫ్యాబిక్ ని మడుస్తూ, చివరి వరకు వచ్చేంత వరకు అలాగే చేస్తూ ఉండాలి.

ఇప్పుడు స్కేల్ సహాయంతో ఈవిధంగా ఫ్యాబ్రిక్ పొడవు అంతటా పాయింట్స్ ని కనెక్ట్ చేసుకోవాలి. అన్ని పాయింట్స్ కి అలాగే చేసుకోవాలి.




పై నుంచి కింది వరకు నాలుగు వెర్టికల్ లైన్స్ వచ్చేంత వరకు మీరిలాగే చేయాలి. గేదరింగ్ ఫూట్ తో మీరు కుట్టబోయే లైన్స్ ఇవే.

దాన్ని మొదలుపెట్టటానికి ముందు మనం మామూలు ప్రెస్సర్ ఫూట్ ని తీసివేసి గేదరింగ్ ఫూట్ ని పెట్టుకోవాలి. ఈవిధంగా నార్మల్ ప్రెస్సర్ ఫూట్ స్క్రూ ని తెరిచి, ప్రెస్సర్ ని పైకెత్తి ఫూట్ ని తొలగించాలి.

గేదరింగ్ ఫూట్ ని తీసుకొని దాన్ని స్క్రూతో సరిగ్గా పెట్టి, ప్రెసర్ ని కిందికి తోసి, కదలకుండా స్క్రూ బిగించాలి.

మీ ఫ్యాబ్రిక్ ని మెషిన్ దగ్గరకు తీసుకువెళ్ళండి.

ఇప్పుడు మీ మెషిన్ సెట్టింగ్స్ ని మార్చుకోవాలి – స్టిచ్ పాటర్న్ సెలక్టర్ని ఏ కి తిప్పుకోవాలి, స్టిచ్ లెంగ్త్ ని మాక్సిమమ్ కి సెట్ చేసుకోవాలి, త్రెడ్ టెన్షన్స్ ని 5 లో ఉంచుకోవాలి.

మార్క్ చేసిన లైన్ వెంటే జాగ్రత్తగా కుట్టటం మొదలుపెట్టాలి. మీరు కుట్టేటప్పుడే సాఫ్ట్ గేదర్స్ రావటం చూడొచ్చు.

చివరి వరకు అలాగే కుట్టాలి. సూదిని పైకెత్తి, దారాన్ని ట్రిమ్ చేసుకోవాలి. తరువాతి లైన్ వెంటే అలాగే కుట్టాలి. మార్క్ చేసిన లైన్స్ వెంటే నాలుగు లైన్స్ గేదర్స్ వచ్చేంత వరకు ఇదే విధంగా చేయాలి.

అందమైన గేదర్స్ లేయర్ తో మీ స్టోల్ ఖచ్చితంగా సిద్ధమైంది. ఇక మీదట మీరు దాని రా ఎడ్జెస్ ని టాస్సెల్స్ తో అందంగా అలంకరించుకోవాలి, దాన్ని చేతితో కుట్టుకోవాలి.

ఫ్యాషన్ యాక్సెసరీగా ఉండే స్టోల్స్ ని ఎప్పుడూ గమనించకుండా ఉండరు – ఐతే వాటికి మీ లుక్ ని మార్చే లేదా గుర్తించేలా చేసే శక్తి ఉంది. అవి దేనికైనా ఫినిషింగ్ టచ్ ని జోడించటంలో సాయపడతాయి, వాటిని డ్రెసెస్ తో వేసుకోవచ్చు కోట్స్ మీద, స్వెట్టర్స్ మీద, జాకెట్స్ సూట్స్ మీద వేసుకోవచ్చు